31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

గురువారం 04 జూన్ 2026 | పేజీలు : 8

## కరీంనగర్ జిల్లాలో 96 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి

### -236 కొనుగోలు కేంద్రాలు మూసివేత
### -3 రోజుల్లో ముగియనున్న కొనుగోళ్ల ప్రక్రియ కలెక్టర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 3 :** జిల్లాలోని 317 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్మకానికి తీసుకొచ్చిన వరి ధాన్యం సేకరణ ప్రక్రియ 96% పూర్తయిందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాసంగికి సంబంధించి 317 కొనుగోలు కేంద్రాల్లో 3,32,098 మెట్రిక్ టన్నుల ధాన్యం అమ్మకానికి రాగా 3,18,959 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి రైతులకు రూ.628 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తవడంతో 236 -2లో

## గోదావరి పుష్కరాల-2027 అభివృద్ధి పనుల

# బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**జగిత్యాల ప్రతినిధి, జూన్ 3 :** గోదావరి పుష్కరాలు-2027 అభివృద్ధి పనుల అదనపు బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి.రాజ గౌడ్ లతో కలిసి గోదావరి పుష్కరాలు-2027 అభివృద్ధి పనుల అదనపు బడ్జెట్ ప్రతిపాదనల పై సంబంధిత ఆర్‌డబి, పి.ఆర్. ఇంజినీరింగ్, దేవాదాయ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ద్వారా గోదావరి పుష్కరాలకు సంబంధించి చేపట్టాల్సిన పనులు, మంజూరైన నిధులు, అదనపు ప్రతిపాదనలు, టెండర్ల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల సందర్భంగా కోటిలింగాల, ధర్మపురి క్షేత్రాలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, వారి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్ల విస్తరణ, అవసరమైన వంతెనల నిర్మాణం, ట్రాఫిక్ నిర్వహణ చర్యలను ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, రోడ్లు-భవనాల శాఖలకు మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు అవసరమైతే మున్సిపల్, డీఎంఎఫ్‌టీ నిధులను కూడా వినియోగించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి అవసరమైన సవరణలు, అనుమతులు తీసుకుని వెంటనే టెండర్లు పిలిచి ప్రాధాన్యత క్రమంలో పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గోదావరి నది తీరంలో ఉన్న పుష్కర ఘాట్లను విస్తరించడంతో పాటు అవసరమైన చోట కొత్త ఘాట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. నీటిపారుదల శాఖ ద్వారా మంజూరైన నిధులతో పుష్కర ఘాట్ల అభివృద్ధి, విస్తరణ పనులు చేపట్టాలని తెలిపారు. ప్రతి పుష్కర ఘాట్ వద్ద వాటర్ షవర్స్, దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక షెడ్లు, తాగునీటి వసతులు, పారిశుద్ధ్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధర్మపురి ఆలయం సమీపంలో హెలిప్యాడ్, రహదారులు మరియు ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు అవసరమైన నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని సూచించారు. కోటిలింగాల, ధర్మపురి దేవాలయాల అభివృద్ధికి మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం భక్తులు సులభంగా స్వామివారి దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కోటిలింగాల, ధర్మపురి క్షేత్రాలలో గోదావరి పుష్కరాల ఏర్పాట్ల కోసం ప్రభుత్వం మొదటి విడతలో రూ.117 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. కోటిలింగాల క్షేత్రంలో ఇరిగేషన్ శాఖ ద్వారా రూ.16.10 కోట్లు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా రూ.8 కోట్లు, ఆలయ అభివృద్ధికి -2లో

## పవన్ కళ్యాణ్

# నోటికొచ్చినట్లు మాట్లాడడం సరికాదు

### తిరిగి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే.



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 03 :** జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైంది కాదని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హితవు పలికారు. బుధ వారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండ ల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం పవన్ కళ్యాణ్ వాఖ్యల పై మీడియా ప్రశ్నించగా మంత్రి అడ్లూరి స్పందిస్తూ నోరుందని పవన్ కళ్యాణ్ తెలంగాణా మీ జాగీరా అంటూ చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఉమ్మ డి రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు రాష్ట్రల ప్రజలు అన్నదమ్ములవలె కలిసి, మెలసి ఉంటున్నారని, హీరోగా పవన్ కళ్యాణ్ ను అందరూ అభిమానిస్తారని, రాజకీయంగా తప్ప ఆయనతో మాకె లాంటి విబేదాలు లేవని, తెలంగాణ ప్రజలు దయాగుణం కలవారని, వచ్చే ఎన్నికల్లో జనసేన పోటీచేసినా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేత్రత్వంలో తిరిగి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే నని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ సభ పెట్టుకుంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులి స్తార ని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. సభకు అనుమతి రాకుంటే తెలంగాణ ప్రభుత్వా న్ని, నాయకులను విమర్శించడం సరైంది కాదని అడ్లూరి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా..

# ఆహ్లాదం పెంచేలా వేములవాడ బండ్ పార్క్ అభివృద్ధి





చురకలు ప్రతినిధి సిరిసిల్ల జూన్ 03 : దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పుణ్య క్షేత్ర ఆధ్యాత్మిక శోభ మరింత వెల్లివిరిసేలా గుడి చెరువు బండ్ పార్క్ పై మహాశివుడి విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాల ఏర్పాటు పూర్తి అయింది. వేములవాడ గుడి చెరువు బండ్ పార్కును భక్తి భావం పెంచేలా.. ఆహ్లాదం..ఆనందాన్ని పంచేలా వీటీఏడీఏ (వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ) ఆధ్వర్యంలో అందంగా తీర్చిదిద్దుతున్నారు. వేములవాడ దేవస్థానానికి సమీపంలో ఉన్న ఈ బండ్ పార్క్ ను పట్టణ ప్రజలు, ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంతో పాటు, సుందరీకరణ పనులు చేపడుతున్నారు. గుడి చెరువు అభివృద్ధి పనులను గత ఆరు నెలల క్రితం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రణాళిక ప్రకారం చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు ఆధ్యాత్మికత భావం ఉట్టిపడేలా, భక్తి భావం పెంపొందిం చేలా మహాశివుడి విగ్రహంతో పాటు, -2లో

# కరీంనగర్ జిల్లాలో 96 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి

**మొదటి పేజీ తరువాయి....** కేంద్రాలను అధికారులు మూసివేశారని, ఈనెల 6వ తేదీలోగా మిగిలిన 81 కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. మొత్తంగా మరో మూడు రోజుల్లో యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నూరు శాతం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల్లో, మానకొండూర్ నియోజకవర్గంలోని మానకొండూర్, శంకరపట్నం మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నూరు శాతం పూర్తి కావడంతో అన్ని కొనుగోలు కేంద్రాలను మూసి వేసినట్లు వివరించారు. చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కొనుగోలు ప్రక్రియ 3 రోజుల్లో ముగియనుందని తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యం నుండి 3,16,926 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించామని, 95% తరలింపు ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కేవలం 13,139 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉందని, ఈ ప్రక్రియ మరో మూడు రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు.

# గోదావరి పుష్కరాల-2027 అభివృద్ధి పనుల...

**మొదటి పేజీ తరువాయి....**రూ.10 కోట్లు కలిపి మొత్తం రూ.34.10 కోట్లతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు.అదేవిధంగా ధర్మపురి క్షేత్రంలో ఇరిగేషన్ శాఖకు రూ.22.20 కోట్లు, రోడ్లు-భవనాల శాఖకు రూ.25.80 కోట్లు, పంచాయతీరాజ్ , మున్సిపల్ శాఖలకు రూ.25.70 కోట్లు, ఆలయ అభివృద్ధికి రూ.10 కోట్లు కలిపి మొత్తం రూ.83.70 కోట్ల నిధులు మంజూరైనట్లు వివరించారు.పుష్కర ఘాట్లకు చేరుకునేందుకు అవసరమైన రహదారుల నిర్మాణం, భూసేకరణ, హరిత హోటల్, సబ్‌స్టేషన్ తదితర అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను అధికారులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జగిత్యాల ఆర్.డి.ఓ. మధుసూదన్, దేవాదాయ శాఖ, మున్సిపల్, వివిధ ఇంజినీరింగ్ శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

### ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా..

# ఆహ్లాదం పెంచేలా వేములవాడ బండ్ పార్క్ అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి...** సప్తమాత్రికల విగ్రహాలు, అలాగే గుడి చెరువులో బోటింగ్ సదుపాయం ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆలోచన, ఆదేశాల మేరకు పర్యాటక శాఖ అధికారులు బండ్ పార్క్ లో 40 ఫీట్ల ఎత్తైన మహాశివుడి విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాలు ఏర్పాటు చేశారు. గుడి చెరువులో బోటింగ్ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు టెండర్ దశలో ఉన్నాయి. వేగంగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి బోటింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసేందుకు పర్యాటక శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. బోటింగ్ సదుపాయం అందుబాటులోకి వస్తే కుటుంబాలతో వచ్చే భక్తులు, పర్యాటకులకు మరింత వినోదాన్ని అందించడంతో పాటు వేములవాడలో పర్యాటక రంగ అభివృద్ధికి కూడా దోహదపడనుంది.బండ్ పార్క్ లో శివుని విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాల ఏర్పాటు, బోటింగ్ సదుపాయం, ఇతర అభివృద్ధి పనులపై పట్టణ ప్రజలు సానుకూల స్పందన వ్యక్తం చేస్తున్నారు.తుది దశకు చేరుకున్న బండ్ పార్క్ మిగతా అభివృద్ధి పనులను పూర్తి చేసి, బోటింగ్ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చి త్వరగా ప్రారంభానికి సిద్ధం చేసేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం వేములవాడ పట్టణంలోని గుడి చెరువు బండ్ పార్క్ ను క్షేత్ర స్థాయిలో సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.నేమ్ బోర్డు, టాయిలెట్లు, ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభానికి సన్నాహాలు చేయాలని సూచించారు.

## ప్రిన్స్‌టన్ విద్యా సంస్థలకు సుప్రీం మొట్టికాయలు

**న్యూఢిల్లీ,జూన3(చురకలు):**అమెరికాలో ఉన్న ప్రిన్స్‌టన్ యనివర్సిటీ పేరు వాడుతుండటంపై తెలంగాణలోని ప్రిన్స్‌టన్ విద్యాసంస్థలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ యనివర్సిటీకి తమకు సంబంధం లేదని స్పష్టం చేస్తూ బోర్డులు పెట్టాలని తెలంగాణ కాలేజీని ఆదేశించింది. జూన్ 12లోగా ప్రముఖ దినపత్రికల్లో కనీసం పావు పేజీ ప్రకటనలు ఇవ్వాలని కాలేజీ యాజమాన్యాన్ని ఆదేశించింది .

### జవహర్ బాల్

# మంచ్ కోఆర్డినేటర్ గా నరసయ్య



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ( పెద్దపల్లి) జూన్ 3:**పెద్దపల్లి జిల్లా జవహర్ బాల మంచు కోఆర్డినేటర్ గా దేవి లక్ష్మీ నరసయ్య నియామకం జరిగింది. టిపిసిసి కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంస్థ జవహర్ బాల్ మంచ్ పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ గా నియామక పత్రాన్ని రామగుండం శాసనసభ్యులు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా అందుకున్నారు... జవహర్ బాల్ మంచ్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కోఆర్డినేటర్ ప్రవీణ్ బాబు ఈ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకుగాను కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని లక్ష్మీ నరసయ్య అన్నారు. తనను నియమించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

## పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 3.** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నాయకులతో నిర్వహించిన తొలి సమీక్షా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చన్న పటేల్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన అన్నారు. పార్టీ అధిష్టానం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడంతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని బుద్ధార్తి బుచ్చన్న పటేల్ గారు కోరారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# సర్పంచ్‌ను సత్కరించిన మైనార్టీ నాయకులు


**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 3.**కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల యువ నాయకుడు మెహారాజ్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.కమాన్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్‌ను బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మైనారిటీ మండల యువ నాయకుడు మెహారాజ్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి



ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రంగు సత్యనారాయణ గౌడ్ నాయకత్వంలో మండలంలోని గ్రామపంచాయతీల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయనకు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్ష పదవి రావడం అభినందనీయమని పేర్కొన్నారు.రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ గ్రామ ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్, అహ్మద్ హుస్సేన్, అఫ్రోజ్ ఖాన్, ముజాహిద్, షోయాబ్, ఆరిఫ్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గంగపాలెంలో పెద్దపులి సంచారం

**ఏలూరు,జూన3(చురకలు):**పోలవరం జిల్లా దేవీపట్నం మండలం గంగపాలెంలో పెద్దపులి సంచారం కలవరపెడుతోంది. మంగళవారం రాత్రి పశువులపై దాడి చేసిన పులి.. 16 దూడలు, ఒక గేదెను హతమార్చింది. దీంతో గ్రామస్థుల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో భారీగా పశువులు ఉండటంతో పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు.. మైదాన ప్రాంతాల నుంచి గండి పోచమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లే భక్తులను పోతవరం వద్ద అటవీ శాఖ అధికారులు నిలిపేస్తున్నారు. మొత్తంగా గంగంపాలెం గ్రామం సవిప ప్రాంతాల్లో పెద్దపులి సంచారంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గత కొద్ది రోజులుగా అటవీ ప్రాంతాల నుంచి గ్రామాల వైపు వస్తున్న పెద్దపులి మగజీవాలపై వరుసగా దాడులు



చేస్తోంది. ఇప్పటివరకు 14 ఆవుదూడలు, 2 గేదెలను చంపింది. దీంతో రైతులు, పశుపోషకులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.గ్రామ శివార్లలో సంచరిస్తున్న పులి పశువుల మందలపై దాడి చేస్తోంది. ముఖ్యంగా గంగంపాలెం, దండంగి, పోశమ్మగండి గ్రామాల పరిసర ప్రాంతాల్లో ప్రజలు బయటకు రావడానికి కూడా భయపడుతున్నారు. పిల్లలను ఒంటరిగా బయటకు పంపకూడదని గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం పెద్దపులి దండంగి గ్రామం, పోశమ్మగండి గ్రామాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. పులి కదలికలను పర్యవేక్షించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. అదేవిధంగా అటవీశాఖ ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి పులిని సురక్షితంగా పట్టుకునేందుకు చర్యలు చేపట్టాయి. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా ఉండాలని సూచిస్తున్నారు. పులి కనిపించిన వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నారు. ఈ ఘటనతో దేవీపట్నం మండలం పరిసర ప్రాంతాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది. ఒకవైపు పశువుల నష్టం రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తుండగా, మరోవైపు ప్రజల భద్రతపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పులిని త్వరగా పట్టుకుని తిరిగి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టేందుకు అటవీశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# ఖేత్ బచావో అభియాన్ రైతు అవగాహన సదస్సులు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 03 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో 'ఖేత్ బచావో అభియాన్' అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవ సాయ అధికారి సాయికిరణ్ తెలిపారు. ఇందులో భాగంగా స్థంభంపల్లిలో బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేల సంరక్షణ పద్ధతులు, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం, యూరియా వాడకం తగ్గింపు, నెలలో పోషకాల పెంపుదల, రసాయన ఎరువుల తగ్గింపు, సేంద్రియ ఎరువుల వాడకం, బయో ఎరువుల వాడకం పెంపు, ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం






వైపు మొగ్గు చూపేలా రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. ఒకే తీరు పంట కాకుండా పంట మార్పిడి, అంతర పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు, వరి కొయ్యలు కాల్చకుండా భూమిలోనే కుళ్లింప జేసే పద్ధతులు, డిమాండ్ ఉన్న సన్నరకం వరి మొదలైన వాటి గురించి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజయ్య, ఉపసర్పంచ్ గంగారాజం,వ్యవసాయ విస్తరణ అధికారులు రవళిక, వంశీ,రైతులు పాల్గొన్నారు.

# రైతులు నేల ఆరోగ్యాన్ని పరిరక్షించాలి

**-ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (03) :** రైతులు నేల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్ సుచనలు చేశారు.మండలంలోని అమ్మకపేట్ గ్రామంలో ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమం వ్యవసాయ శాఖ అద్వర్యం నిర్వహించారు. ఈసందర్భంగా ఎఓ రాజ్ కుమార్ మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని పరిరక్షించడం, సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడం , రైతులకు సమీకృత పోషక యాజమాన్యం,నానో యూరియా, నానో డీఏపీ వినియోగం, యూరియా బుకింగ్





యాప్, రైతు రిజిస్ట్రీ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. రైతులు సహజ వ్యవసాయ పద్ధతులను క్రమంగా అవలంబించాలని,పంట అవశేషాలను తగులబెట్టడం వల్ల నేల సారం తగ్గడంతో పాటు పర్యావరణానికి నష్టం కలుగుతుందని, అటువంటి చర్యలకు రూ.5 వేల నుండి రూ.25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని ఎఓ రాజ్ కుమార్ అన్నారు.వరి సాగులో వినియోగదారుల ఆదరణ పొందిన సన్న రకాలైన బిపిటి-5204, తెలంగాణ సోనా, హెచ్ఎంటీ, జై శ్రీరామ్, కె ఎన్ ఎం-1638, జె యల్ -1798 రకాలను సాగు చేసి మెరుగైన ధరతో పాటు ప్రభుత్వం అందించే బోనస్ ను పొందవచ్చునని రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశీరెడ్డి బస్వర్ రెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల నాయకుడు కొమిరెడ్డి రాములు

**-టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల జూన్ 3 :** ప్రజా రాజకీయాల్లో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు, సుప్రీం కోర్టు న్యాయవాది,మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు అని టీబీసీ జేఏసీ రాష్ట్రఅధ్యక్షులు, మున్నూరు కాపు రాష్ట్ర సెక్రెటరీ జెనరల్, సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కొనియాడారు. మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలో కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలను కుటుంబ సభ్యులు కొమిరెడ్డి కరం చంద్, కోమిరెడ్డి విజయ్ ఆజాద్, కపిల్, తమ్ముడు కొమి రెడ్డి రామ్ చందర్ లు నిర్వహించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు.ఈ



కార్యక్రమం లో టీ బీసీ జేఏ సీ, మున్నూరు కాపు, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్ల, సంఘాల ప్రతినిధులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పాల్గొని కొమి రెడ్డి రాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి ఉద్యమ రాష్ట్ర అధ్యక్షులుగా,నన్ను జగిత్యాల డివిజన్ అధ్యక్షులుగా నియమించగా ఉమ్మడి జిల్లా కలెక్టరేట్ పై జెండా ఎత్తగా పోలీస్ లాఠీ దెబ్బలు తిని 20 రోజుల పాటు అస్పత్రి పాలయ్యి కేసులు ఎదుర్కొన్న సంఘటనలు గుర్తు చేశారు. కొమి రెడ్డి రాములు,కొమి రెడ్డి జ్యోతక్క



విగ్రహాలను మెట్‌పల్లి డివిజన్ కేంద్రం లో ముఖ్య కూడలిలో పెట్టించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను కోరారు. టీ బీసీ జేఏ సీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, సీనియర్ సిటిజెన్స్ మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, కార్యదర్శి సౌదాల కమలాకర్, ఉపాధ్యక్షులు ఎం. స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. డి. యాకుబ్, మున్నూరు కాపు సంఘము జిల్లా అధ్యక్షులు చెదలు సత్య నారాయణ, నాయకులు పుప్పాల కిషోర్ కుమార్, పుప్పాల నర్సింగారావు, గంగము జలజ,తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులను అభినందించిన ఎస్ఐ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం. లో బుధవారం జాతీయ కరాటే పోటీలలో బ్లాక్ బెల్టు సాదించిన కరాటే విద్యార్థులు వి. హరిప్రీత్, ఏ. హృషికేష్ లను శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ సమక్షంలో విద్యర్థులను ఇబ్రహీంపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ అభినందించారు.అనంతరం ఎస్.ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఇలాంటి కరాటే ఆత్మరక్షణ, యుద్ధ విద్యలు అందరూ విద్యార్థి దశ నుండే నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, ఫోటోగ్రాఫర్ ప్రదీప్, మధు, కరాటే మాస్టర్లు, నవీన్, విశ్వ తేజ, కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కేత్ బచావో అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహణ



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 03 :** కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బుధవారం "కేత్ బచావో అభియాన్" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పంట పొలాల సంరక్షణ,నేల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి ఆర్. నాగమణి మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ముఖ్యంగా వరి కొయ్యకళ్లకు నిప్పు పెట్టవద్దని, అలాంటి చర్యల వల్ల నేల సారవంతత దెబ్బతినడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్-27 ప్రకారం ఈ సూచనలను ఉల్లంఘించే రైతులపై గ్రామ పంచాయతీలు జరిమానాలు విధించే చర్యలు తీసుకుంటాయని తెలిపారు. అలాగే ఈ వానాకాలంలో రైతులు తప్పనిసరిగా సన్న రకాల వరి సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగారెడ్డి, ఏఈఓ ఫమీనా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాలకవర్గం ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన, బాసర ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యం లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను కళావేదిక వద్ద శాలువా పూలమాలలతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తరి రామానుజం, ఉప సర్పంచ్ బర్మ మల్లయ్య,ఉపాధ్యాయులు కోదండపాణి,శంకర్ నాయకులు పెంట లింబద్రి, నాంపల్లి వెంకటాద్రి,కోత్తురి సుధాకర్,వార్డు సభ్యులు దోనికెన రాజేష్, సిలివేరి మహేష్,చిట్యాల రాజ్ కుమార్,గుండ భవ్యశ్రీ,పట్నం పోశ,పుప్పాల సరళ,గోడిసెల రమ్య,బెల్లల లౌక్య ఉపాధ్యాయులు,విద్యర్థులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు ముందస్తుగా రూ. 100 కోట్ల నిధులు



**చురకలు,విలేఖరి, వెల్గటూర్, జూన్ 03.:** రానున్న 2027 గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా రూ.100 కోట్లు తొలి విడత నిధులు విడుదల చేసిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలకేంద్రం పెద్దవాగును ఆను కొని రాష్ట్ర రహదారినుండి కోటిలింగాల గోదావరి, కోటేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్లు నిర్మాణం చేసేందుకు రోడ్లు భవనాలు,పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంత్రిపరిశీలించారు.వెల్గటూర్ నుండి రాజక్కపల్లె వరకు రోడ్డు విస్తరణ,పాశిగాం రాష్ట్ర రహదారినుండి కోటిలింగాల వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టాలని అధికారులకు మంత్రి సూచించారు. వెల్గ టూర్ లో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలోని పెద్ద వాగు నుండి కోటిలింగాల గోదావరి వరకు పర్యాట కులను ఆకర్షించే విధంగా బోటింగ్ సౌక ర్యం కల్పించాలని మంత్రి సూచించారు. ధర్మపురి పట్టణంలో మంగళ్ ఘాట్ నుండి బ్రాహ్మణ సంఘం, పోచమ్మ గుడి మీదుగా దమ్మన్నపేట రోడ్డుకు కలిసే విధంగా బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. గత ప్రభుత్వకాలంలో ఆగ మేఘాల మీద పుష్కర పనులు ప్రారంభించి నాణ్యతకు తిలోధకాలు ఇచ్చారని, పుష్కరాల సమయంలో పనులు నడవడంతో పుష్కరాలకు వచ్చిన భక్తుల ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి ఆరోపించారు.ప్రస్తుతం ఏడాది ముందే పనులు ప్రారంభించి 2027 మార్చి వరకు పుష్కరాల అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా చర్యలుతీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ట్రాఫిక్, మౌళిక సదుపాయాలు, ఆలయాల పునరుద్ధరణతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి అడ్లూరి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ధర్మపురి నియోజకవర్గానికి పుష్కరాల సందర్భంగా పెద్ద ఎత్తున నిధులు తీసుకువస్తానని ఇచ్చిన మాట ప్రకారం పుష్కరాలకు ప్రత్యేక నిధులు తీసుకు వస్తున్నట్లు మంత్రి తెలిపారు. సంబంధిత ధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలు



**మెట్ పల్లి రూరల్, జూన్ 3:** మెట్‌పల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత స్వర్గీయ కొమిరెడ్డి రాములు 78వ జయంతి సందర్భంగా మండల జగ్గాసాగర్ గ్రామంలో బుధవారం గ్రామ ఉపసర్పంచ్ లక్క చిన్నయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భగా కొమిరెడ్డి రాములు చిత్రపటానికి పాలాభిషేకం జరిపి ఉపాధి హామీ కూలీలకు, ట్రాక్టరు యాజమాన్య సంఘం సభ్యులకు మరియు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య సహాయ కేంద్రంలో చికిత్స పొందుతున్న వారికి మజ్జిగ ప్యాకెట్, అరటి పండ్లను పంపిణీ చేశారు. కొమిరెడ్డి రాములు ఎమ్మెల్యే గా తను గ్రామాలకు చేసిన సేవలను కొనియాడుతూ వారి జీవనవిధానం నేటి యువకులు రాబోయే రాజకీయ తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయని పేదల పెన్నిదిగా వారి సేవలకు జీవితాంతం నియోజకవర్గం రుణపడి ఉంటుందాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అల్లాల అంజిత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పుప్పాల గంగాధర్, సర్పంచ్ పుల్ల సాయిగౌడ్, వార్డ్ సభ్యులు మహ్మద్ అజాహరొద్దీన్, సుంచికాల సురేష్ , నాయకులు రంగు మహేష్ , గాజవేణి కుమార్, కోరం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను
# దర్శించుకున్న రఘునాథ్ యాదవ్



**మల్యాల,జూన్ 03 :** జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర యాదవ సహకార కార్పొరేషన్ చైర్మన్ మారబోయిన రఘునాథ్ యాదవ్ ఈరోజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ఉపప్రధాన అర్చకులు చిరంజీవి వేదోక్త ఆశీర్వచనాలు అందించి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సూపరిండెంట్ ఉపాధ్యాయుల చంద్ర శేఖర్, మరియు యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ సిఐ
# కరుణాకర్‌కు ఉత్తమ సేవా పథకం



**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ జూన్ 3:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం లో భాగంగా మంగళవారం కరీంనగర్లో జరిగిన వేడుకల్లో హుజూరాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను సిపి గౌస్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. సీఐ స్థానికంగా శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయడమే కాకుండా, పలు క్రిటికల్ కేసులను శోధించి చేదించారు. అలాగే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజల మన్ననలు అందుకున్నారు. హుజూరాబాద్ లో ఏడాది క్రితమే సిఐగా కరుణాకర్ బాధ్యతలు స్వీకరించారు. డ్రగ్స్ పై, ట్రాఫిక్ పై, సైబర్ నేరాలపై ఆయన యువతకు విద్యార్థులకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హుజూరాబాద్ లో నేరాల అదుపునకు కూడా విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్న సిఐ కరుణాకర్ ను స్థానిక రాజకీయ పార్టీల నేతలు, పోలీసు అధికారులు సిబ్బంది అభినందిస్తున్నారు.

# అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 03 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం పెద్దవాగు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులను రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం పరిశీలించారు.ప్రస్తుతం గర్భగుడి నిర్మాణం జరుగుతుందగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.త్వరిత గతిన ఆలయ నిర్మాణ పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని,తనవంతు సహకారం అందజేస్తానని అయ్యప్ప సేవా సమితి సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, కాంగ్రెస్ నాయకులు,పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన డీఆర్వో కె.వై. ప్రసాద్



**జగిత్యాల ప్రతినిధి,జూన్ 3 :** జగిత్యాల జిల్లా డీఆర్వో (జిల్లా రెవెన్యూ అధికారి)గా ఇటీవల నియమితులైన కె.వై. ప్రసాద్ బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిపాలన, రెవెన్యూ శాఖ కార్యక్రమాలు,ప్రజాసమస్యల పరిష్కారాలపై పారదర్శకంగా,బాధ్యతా యుతంగా వ్యవహరించాలని జిల్లా అభివృద్ధి, ప్రజలకు సమర్థవంతమైన సేవలందించడంలో రెవెన్యూ యంత్రాంగం కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లా పరిపాలన లక్ష్యాల సాధనకు పూర్తిస్థాయిలో సహకరిస్తూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని డీఆర్వో కె.వై. ప్రసాద్ తెలిపారు.

# ఆధార్ చెల్లదని మహిళను దూషించిన కండక్టర్ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలి



**చురకలు విలేఖరి,వెల్గటూర్ జూన్ 03 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన బండారి పద్మ అనే మహిళ కరీంనగర్ డిపో బస్సులో ధర్మారంలో ఎక్కి కరీంనగర్ టికెట్ అడగగా ఆధార్ కార్డు చెల్లదంటూ కండక్టర్ మరియు డ్రైవర్ అట్టి మహిళను మెడ పట్టి గెంటేస్తా బస్సు దిగమని గొడవ చేసి దూషించిన సంఘటన వెలుగుచూసింది. ఆధార్ కార్డు ఉండడంతో ఫ్రీ బస్సే కదా అని డబ్బులు వెంటనే తీసుకుపోని ఆ మహిళ బస్సులో పరిచయం ఉన్న ప్రయాణికుడి దగ్గర డబ్బు లు అడిగి టికెట్ తీసుకుంది. అదే ఆధార్ కార్డు పై తిరుగు ప్రయాణంలో ఫ్రీగా బస్సులో తిరిగి వచ్చింది. అట్టి బస్సులో చెల్లలేదన్న ఆధార్ కార్డు, ఇట్టి బస్సులో ఎలా చెల్లినట్లు, ఈ విషయంపై తనపై దురుసుగా ప్రవర్తించిన కండక్టర్,డ్రైవర్ ల పై చర్యలు తీసుకోవాలని ఆ మహిళ డిఎం కు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా ఇంతవరకు కండక్టర్,డ్రైవర్ పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తుంది.నాకు జరిగిన అవమానం మరో మహిళకు జరగరాదని,ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, జూన్ 03 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛ గ్రామం, సురక్షిత జలవాయు' కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి తో కలిసి డిఆర్డీఏ రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1 నుండి జూన్ 5 వరకు రోజువారీ కార్యాచరణలను పకడ్బందీగా



నిర్వహించాలని తెలిపారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అమలులోకి వచ్చిన 2026 నూతన ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రతి గ్రామ పంచాయతీ లో తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఈ నియమాల ప్రకారం వ్యర్థాలను నాలుగు విభాగాలుగా విభజించి పొడి, తడి వ్యర్థాలుమెడికల్, ప్రత్యేక వ్యర్థాలుఈ విధంగా విభజించిన వ్యర్థాలను పర్యావరణానికి అనుకూలమైన పద్ధతుల్లో నిర్వహించడం ద్వారా గ్రామాలను స్వచ్ఛంగా ఉంచుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే దిశగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు విస్తృతంగా అవగహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి డీఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ శ్రీలత జిల్లా స్వచ్ఛ్ భారత్ మిషన్ కన్సల్ టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిపెండెంట్ కార్మికులకు నియామక పత్రాలు ఇవ్వాలి

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**

**జిఎం కార్యాలయం ఎదుట ధర్నా, వినతి పత్రం అందజేత**

**చురకలు ప్రతినిధి,భూపాలపల్లి, జూన్ 03 :** సింగరేణిలో మెడికల్ అన్‌ఫిట్ పొందిన కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా




కేంద్రంలోని సింగరేణి జిఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ అన్‌ఫిట్ అయి, సుమారు 400 మంది డిపెండెంట్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. భూపాలపల్లి ఏరియా నుంచే దాదాపు 70 మంది ఉన్నారన్నారు.వీరంతా మెడికల్ టెస్టులు పాసై రెండేళ్లు గడుస్తున్నా.. ప్రభుత్వం, యాజమాన్యం నియామక పత్రాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు.ఉద్యోగాలు రాక ఆయా కుటుంబాలు దుర్భర జీవితాలు గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.?జూన్ 2న నియామక పత్రాలు వస్తాయని ఆశించిన కార్మికులకు నిరాశే ఎదురైందని, అందుకే ఓపిక నశించి ఈ ధర్నాలకు దిగామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా స్పందించకుంటే జూన్ నెలలోనే సమ్మెకు వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. అనంతరం స్థానిక జిఎం ఏ. రాజేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, నాయకులు ఆసిఫ్ పాషా, జి. శ్రీనివాస్, నూకల చంద్రమౌళి, తోట రామచందర్, రాజేందర్, గణేష్, ప్రవీణ్ కుమార్, క్యాతరాజు సతీష్‌తో పాటు సుమారు 200 మంది కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్‌లో నిర్మల్ అర్బన్ విజయం

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 03 :** నిర్మల్ జిల్లా కేంద్రంలోనీ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ - 14 ౨20 సిరీస్ లో నిర్మల్ అర్బన్ జట్టు విజేతగా నిలిచింది.



జిల్లాలోని లక్కీ క్రికెట్ మైదానంలో ద్వితీయ స్థాయి జిల్లా అండర్-14 క్రికెట్ పోటీలను నిర్వహించగా పలు జట్లు పాల్గొన్నాయి. ఫైనల్లో నిర్మల్ గ్రామీణ - నిర్మల్ పట్టణ జట్లు బుధవారం ఫైనల్ లో తలపడ్డాయి. ఉత్కంఠగా సాగిన పోరులో నిర్మల్ అర్బన్ జట్టు విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకుంది.ఈ కార్యక్రమంలో జట్టు కోచ్ రామరాజు, క్రీడాకారులు మరియు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

**-ఇబ్రహింపట్నం విద్యుత్ శాఖ ఎఈ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (03)** : విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎఈ సతిష్ బుధవారం సుచించారు. ఈసందర్భం గా ఎఈ మాట్లాడుతూ మండలంలోని గోదుర్ గ్రామంలోని 132/33 కెవి పెద్ద సబ్ స్టేషన్ నుండి యామపూర్, వేములకుర్తి సబిస్టెషన్ కీ వచ్చే 33 కెవి గోదుర్ ఫీడర్ పరిది లో చెట్ల కొమ్మలు కొట్టడం కొరకు గురువారం ఉదయం 08:00 గంటల నుండి మధ్యహ్నం 12:00 గంటల వరకు తిమ్మాపూర్, తండా, యామాపూర్,ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, బర్దిపూర్, మూలరాంపూర్ గ్రామాల పరిధిలో విధ్యుత్ సరఫరా నిలిపి వేయటం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఎఈ సుచించారు.

## సీపీఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన

# కోర్టు కానిస్టేబుల్ భాస్కర్



**-కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ ని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 03 :** జిల్లా కోర్టు ఆవరణలో ఇల్లంతాకుంట మండలం కట్కూరు గ్రామానికి చెందిన వెంకటేశం కోర్టు కి హాజరు కాగా అకస్మాత్తుగా గుండె నొప్పితో కుప్పకులగా అక్కడే ఉన్న కొనరావుపేట పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ సకాలంలో స్పందించి సీపీఆర్ చేయడంతో బాధితుడు స్పృహలోకి రావడంతో పాటు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.కానిస్టేబుల్స్ చాకచక్యంగా వ్యవహరించడంతో వెంకటేశం ప్రాణాలతో బయటపడ్డారు. సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ లను నెటిజన్లు అభినందిస్తున్నారు.హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి తక్షణం సాయపడేలా పోలీసులకు ఉన్నతాధికారులు ఇప్పించిన సీపీఆర్ శిక్షణ ఓ నిండు ప్రాణం నిలబెట్టింది.

## జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ




**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 03 :** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు నిర్మల్ జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఐఎఫ్ఎస్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు.ఈ బైక్ ర్యాలీ జిల్లా అటవీ కార్యాలయం నుండి ప్రారంభమై మంచిర్యాల్ చౌరస్తా, శాంతినగర్ చౌరస్తా, బస్టాండ్ మీదుగా చించోలి అర్బన్ పార్క్ వరకు కొనసాగింది. ర్యాలీలో జిల్లా అటవీ శాఖ సిబ్బంది, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే మాట్లాడుతూ, మొక్కల పెంపకాన్ని పెద్ద ఎత్తున ఉద్యమ రూపంలో చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీ మండలాధికారులు ఆదం.నాగిని భాను, శివకుమార్ (నిర్మల్, ఖానాపూర్), రామకృష్ణారావు ఎఫ్ఆర్ఓ నిర్మల్, జిల్లా అటవీ క్షేత్ర అధికారులు, జిల్లా అటవీ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిని సన్మానించిన కేటీఆర్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 03 :** ఎల్లారెడ్డిపేట మండల ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి ఉప సర్పంచ్ మందాటి రాము యాదవ్‌ని సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు సిరిసిల్ల లోని తెలంగాణ భవన్లో



శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భం గా మండలంలోని ఉప సర్పంచ్‌లు మరియు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## బుగ్గరాజేశ్వర తండాలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ 4.10లక్షల మంజూరు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 03 :** బుగ్గరాజేశ్వర తండాలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ 4.10 లక్షల మంజూర్ రూపాయల పనులు వ్యవసాయ పొలాలకు ఉపాధి హామీ కూలీలతోట్రాక్టర్ల ద్వారా మొరము పోయుచున్న రోడ్ల పనులను పరిశీలించడం జరిగింది. సర్పంచ్ అజ్మీర తిరుపతి నాయక్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగున్న పని వ్యవసాయ దారులకు వర్షాకాలము లో రోడ్లు ఉపయోగ కరంగా ఉంటుయి అన్నారు జుజ రాజు ౹ూ నాగరాజు, ఖీూ గణేష్ వార్డు సభ్యులు రమేష్ పంచాయతీ కార్యదర్శి సంపత్ మెట్ దేవేందర్ ఐ రమేష్ మోహన్ పాల్గొన్నారు.

# మహిళలను గౌరవించేందుకే చీరల పంపిణీ

## -మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**ఛురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 03 :** నిరుపేద, మధ్య తరగతి మహిళలను గౌరవించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూరులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి మహిళలకు అందజేస్తున్న ఇందిరమ్మ చీరలు మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవం, చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.గత ప్రభుత్వం లో ఇచ్చిన చీరలు మహిళలు కట్టుకోకుండా పంటచేల వద్ద బెదురు కోసం వాడారని ఆయన గుర్తు చేశారు. మహిళలందరూ ఇందిరమ్మ చీరలు కట్టుకునే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి రంగు, డిజైన్తో చీరలు తయారు చేయించి పంపిణీ చేయిస్తున్నారని ఆయన చెప్పారు. మహిళా సంఘాలకు మాత్రమే ఇందిరమ్మ చీరలు ఇస్తున్నామనే ప్రచారం అవాస్తవమని, అర్హులైన మహిళలందరికీ చీరలు పంపిణీ చేస్తున్నామని ఆయన వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం అలగనూరుకు చెందిన పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఉప కమిషనర్ వేణుమాధవ్ , 8వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది లక్ష్మీనారాయణ రెడ్డి, కంది పెద్ద అశోక్ రెడ్డి, కంది చిన్న అశోక్ రెడ్డి, తొర్తి అరవింద్, పి అనోహర్, జాప రత్నాకర్ రెడ్డి, సింగం రమేష్, బుర్ర లక్ష్మణ్, కుంభాల లింగయ్య, బుర్ర కనకయ్య తో పాటు కార్పొరేషన్ సిబ్బంది మహిళా సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ను సత్కరించిన మైనార్టీ నాయకులు



**ఛురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 3 :** కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల యువ నాయకుడు మెహారాజ్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కమాన్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్‌ను బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మైనారిటీ మండల యువ నాయకుడు మెహారాజ్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.శాలువాతో సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,రంగు సత్యనారాయణ గౌడ్ నాయకత్వంలో మండలంలోని గ్రామపంచాయతీల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయనకు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షపదవి రావడం అభి నందనీయమని పేర్కొన్నారు.రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.గ్రామాల అభివృద్ధి ,ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ గ్రామ ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్,అహ్మద్ హుస్సేన్,అఫ్రోజ్ ఖాన్,ముజాహిద్, షోయాబ్,ఆరిఫ్,తాజ్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో జైలుకు వెళ్లిన బీజేపీ నాయకుణ్ణి సన్మానించిన నేతలు





**ఛురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 03 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన ఉద్యమంలో ఎల్లారెడ్డి పేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకుడు పట్టూరు రాజేశంగుప్తా జైలుకు వెళ్లడాన్ని గుర్తు చేస్తూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డిపెట బి జె పి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు సీనియర్ నాయకులు మండల పదాధికారులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి



### -బుద్ధార్తి బుచ్చన్న పటేల్

**ఛురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 3 :** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నాయకులతో నిర్వహించిన తొలి సమీక్షా సమావేశం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చన్న పటేల్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన అన్నారు. పార్టీ అధిష్టానం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడంతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని బుద్ధార్తి బుచ్చన్న పటేల్ గారు కోరారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ఛురకలు విలేఖరి వీణవంక జూన్ 03 :** వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామ మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న ట్రాక్టర్ కల్వల సమీసంలో పట్టుకున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ట్రాక్టర్ స్టేషన్ తరలించి డ్రైవర్ ,ఓనర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జవహర్ బాల్ మంచ్ కోఆర్డినేటర్‌గా నరసయ్య



**ఛురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) జూన్ 3 :** పెద్దపల్లి జిల్లా జవహర్ బాల మంచు కోఆర్డినేటర్ గా దేవి లక్ష్మీ నరసయ్య నియామకం జరిగింది. టిపిసిసి కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంస్థ జవహర్ బాల్ మంచ్ పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్‌గా నియామక పత్రాన్ని రామగుండం శాసనసభ్యులు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా అందుకున్నారు... జవహర్ బాల్ మంచ్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కోఆర్డినేటర్ ప్రవీణ్ బాబు ఈ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకుగాను కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని లక్ష్మీ నరసయ్య అన్నారు. తనను నియమించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన రాజన్న సిరిసిల్ల జిల్లా డిటిఓ



**ఛురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 03 :** రాజన్న సిరిసిల్ల జిల్లా డిటిఓ డి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మోటార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కట్టెల బాబు పటేల్ గౌరవ అధ్యక్షులు పాతూరి సంజీవరెడ్డి ఉపాధ్యక్షులు సజ్జం నవీన్ ఆడెపు ఆత్రేయ మీసాల మల్లేశం వంగ ప్రవీణ్ గౌడ్,తదితరులు పాల్గొని డిటిఒడి శ్రీనివాస్‌కు శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలిచ్చి అభినందనలు తెలిపారు.

## కార్తీక్ అంత్యక్రియలకు హాజరైన ధార మధు



**ఛురకలు ప్రతినిధి మానకొండూర్ జూన్ 3 :** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునూర్ గ్రామానికి చెందిన టి జి పి ఏ సెక్యూరిటీ ఫోర్స్ రాష్ట్ర కన్వీనర్ దాసారపు సదానందం కుమారుడు కార్తీక్ మంగళవారం రోజున స్వర్గస్తులయ్యాడు. ఈ విషాద ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బుధవారం కార్తీక్ అంత్యక్రియల కార్యక్రమానికి తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ (టిఇపిఏ) వ్యవస్థాపకుడు ధార మధు హాజరయ్యాడు. ఈ సందర్భంగా కార్తీక్ పాడెను మోయడంతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కార్తీక్ మృతి పట్ల పలువురు గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అంత్యక్రియల్లో గ్రామ ప్రజలు,బంధుమిత్రులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పవన్ కళ్యాణ్ నోరు జాగ్రత్త... ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు

**వెల్గటూర్ జూన్ 03 :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హితవు పలికారు.బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో పర్యటన సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. తెలంగాణ మీ "జాగీర" అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. నోరు ఉందని పవన్ కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే బాగుండదని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ సభకు అనుమతి పై ప్రభుత్వా నిబంధనల ప్రకారం సభ నిర్వహణకు అనుమతి ఇస్తారని మంత్రి తెలిపారు. పవన్ కళ్యాణ్ ను హీరోగా అందరూ



అభిమానిస్తారని. తెలంగాణ, ఆంధ్ర ప్రజలు అన్నదమ్ములు లాగా కలిసి ఉంటున్నారని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు తెలువదన్నారు. భారత దేశంలోనే తెలంగాణ ప్రజలకు ఉన్న మంచి మనసు ఎవరికీ ఉండదని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రజలు దయా గుణంతో ఉంటారని వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరో మారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఖరాఖండిగా చెప్పారు.గత ప్రభుత్వ కాలంలో పుష్కరాల పనులు ఆలస్యంగా ప్రారంభించడం వల్ల భక్తులు ఇబ్బంది పడ్డారని. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏడాది ముందుగానే పుష్కరాల పనులు ప్రారంభించి సకల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు గంద్ర ప్రతాప్ రావు, మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావు,కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పుదరి రమేష్,బి సి సెల్ మండల అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జూపాక ప్రవీణ్, పోలోజు శ్రీనివాస్,వార్డు సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి,నక్క సురేష్,నాయకులు మెరుగు నరేష్ గౌడ్,గుమ్ముల అజయ్,కస్తూరి తిరుమల్లేశ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొమిరెడ్డి సేవలు మరువలేనివి



## -ఏడాదిలోపు రాములు, జ్యోతక్క విగ్రహాలు ఏర్పాటు చేస్తాం : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 03 :** న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంత ప్రజలకు మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు అందించిన సేవలు మరువలేనివని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలను బుధవారం మెట్‌పల్లిలో ఘనంగా నిర్వహించగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా కొమిరెడ్డి రాములు, జ్యోతక్క విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రాములు కుటుంబ సభ్యులు సూచించిన ప్రదేశంలో వచ్చే జయంతి నాటికి విగ్రహాల ఏర్పాటు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు పర్యవేక్షణలో విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన పనులు చేపట్టాలని సూచించారు. వచ్చే జయంతి వేడుకలలోపు విగ్రహాల ఏర్పాటు ప్రక్రియ పూర్తికావాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్యతో పాటు కోరుట్ల నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జడ్జిగా ఎంపికైన బత్తుల మానసను సన్మానించిన ఐఎంఏ వైద్యులు

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 3 :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ హుజురాబాద్ యూనిట్ వైద్యులు బుధవారం జడ్జిగా ఎంపికైన మండలంలోని తుమ్మనపల్లి గ్రామానికి చెందిన బత్తుల మానసను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ బి రామ లింగారెడ్డి, డాక్టర్ పి నాగలింగం, డాక్టర్ నారాయణరెడ్డి, డాక్టర్ భాస్కర్ తదిత రులు మాట్లాడుతూ మానస జడ్జిగా ఎంపిక కావడం హర్షనీయమని అన్నా రు. యువత ఆమెను ఆదర్శంగా తీసుకొా ని పైకి రావాలని పిలుపునిచ్చారు. చాలామంది



విద్యార్థులు ఇంజనీరింగ్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల వైపు వెళ్తున్నారని, ప్రస్తుతం అమెరికాలో పరిస్థితులు బాగా లేవని, అలాగే సాఫ్ట్వేర్ ఇండస్ట్రీ కూడా ఒడిదొడుకులు ఎదుర్కొంటుందని గుర్తు చేశారు. విద్యార్థులు ఆర్ట్స్ కోర్సులు చదివినప్పటికీ మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులు న్యాయవిద్యను అభ్యసించాలని, అలాగే సివిల్స్ పై కూడా దృష్టి పెట్టాలని కోరారు. గ్రామీణ ప్రాంతం నుండి మధ్యతరగతి నిరుపేద కుటుంబం నుండి వచ్చిన మానస పట్టుదలతో చదివి అనుకున్నది సాధించారని ఆమె స్థానికంగానే చదివిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ ప్రదీప్, సామాజిక కార్యకర్త మనోజ్ ఉమాదేవి, పాత్రికేయుడు సత్యరాజ్, తూముల వెంకట్ రెడ్డి, మురికి అనిత గౌరీ శంకర్, ముక్కెర కనకయ్య, రావుల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య


**చురకలు క్రైమ్ ప్రతినిధి కరీంనగర్, జూన్ 3 :** కరీంనగర్ రూరల్, దొండు అరుణ్ కుమార్, 35 సంవత్సరాలు అనునతడు పెయింటింగ్ పని చేసుకుంటూ తీగలగుట్టపల్లి లోని విద్యారణ్యపురిలో తన భార్య పిల్లలతో కలిసి కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నాడు, గత కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిస అయి ఇంట్లో తరచు గొడవ పడుతుండేవాడు మంగళవారం రోజున పని ముగించుకొని ఇంటికి వచ్చి భార్య తో గోడవపడి భార్యను కర్రీ పాయింట్ నుండి కూర కొనుక్కు రమ్మని చెప్పి బయటకు పంపించి రాత్రి 9:30 గంటల సమయంలో తను మద్యం మత్తులో మనస్తాపానికి గురై ఇంట్లోని హాల్ రూమ్ లో ఊరి వేసుకున్నాడు.

# ఉప్పల నర్సింగాపూర్‌లో అగ్నిప్రమాదం

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 3 :** హుజురాబాద్ మునిసిపల్ పరిధిలోని ఇప్పల నర్సింగాపూర్ కాట్రపల్లి గ్రామాల మధ్య అతిపెద్ద అగ్ని ప్రమాదం బుధవారం చోటుచేసుకుంది. కొందరు రైతులు తమ పొలాల్లో ఎవరికోతల అనంతరం గడ్డి కొయ్యలను తగుల పెట్టడంతో వేగంగా మంటలు పక్క పొలాలకు దావాణంలో వ్యాపిం చాయి. పెద్ద ఎత్తున పొలాల్లోకి మంటలు వ్యాపించడంతో రైతులు ఆందోళన చెం దారు. చాలామంది రైతులకు సంబంధిం చిన పైపులు, కరెంటు వైర్లు, మోటార్లు కాలిపోయాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేసినప్పటికీ రాత్రి వరకు అదుపులోకి రాలేదు. రైతులు గడ్డి కొయ్యలను తగులబెట్టవద్దని, తద్వారా రైతులకే నష్టం జరుగుతోందని, రోడ్డు







పక్కన ఉన్న చెట్లు కూడా అంటుకుంటు న్నాయని, పర్యావర ణం దెబ్బతింటుం దని, కాలుష్యం ఎక్కువ వుతుందని దీని రైతులకు గుర్తించాలని కోరారు.

# నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

## -120 వాహనాల సీజ్ - ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి

**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూన్ 03:** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా సరైన లేదా మొత్తమే నంబర్ ప్లేట్ లేకుండా టూ వీలర్ వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య మరియు సిబ్బంది నిఘా పెట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా సరైన నంబర్ ప్లేట్ లేని 120 వాహనాలను తాత్కాలికంగా నిర్బంధించి, ఎంవీ యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించారు. అనంతరం



వాహనదారులకు పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం నిబం ధనలు అతిక్రమించడమని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి హెచ్చరించారు. పట్టణంలో రహదారి భద్రత కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ట్రాఫిక్ ఏసీపీ స్పష్టం చేశారు.